Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 296 | హైదరాబాద్ | శుక్రవారం | 12 -07 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# పన్నుల ఎగవేతపై సర్కారు సీరియస్..

- రెవెన్యూ వసూళ్లు ఆశాజనకంగా లేవు?
- జీఎస్టీ వసూళ్లపై నిక్కచ్చిగా ఉండాలి?
- మద్యం రవాణాపై టెక్నాలజీతో నిఘా?
- రిజిస్ట్రేషన్ల ఆదాయం కూడా పెరుగుతుంది
- ఇసుక రవాణాపై స్పెషల్ ఫోకస్?
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై11:**పూర్తి స్థాయి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోతున్న సమయంలో ఆదాయాన్ని ఆర్జించే డిపార్టుమెంట్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయంలో గురువారం సమావేశమయ్యారు.వార్షిక లక్ష్యానికి అనుగుణంగా సాధించిన ప్రగతిపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు వచ్చిన ఫలితాలను పరిగణనలోకి తీసుకుని ఇకపైన అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. పన్నుల ఎగవేతకు ఆస్కారం లేకుండా అన్ని విభాగాలూ కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతీ విభాగం నెలవారీ లక్ష్యాన్ని తయారుచేసుకుని దానికి తగినట్లుగా ఫలితాలను విశ్లేషించుకోవాలన్నారు. పన్నుల వసూళ్ళపై అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాలని నొక్కిచెప్పారు. అవసరమైతే సంస్కరణలను రూపొందించుకోవాలని పేర్కొన్నారు.ఇకపైన ప్రతీ నెలా మొదటి వారంలో స్వయంగా తానే రివ్యూ చేస్తానని, ఆయా శాఖలు ఆర్జించిన ఆదాయం, లక్ష్యంలో సాధించిన ప్రగతి తదితరాలపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. నెలవారీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతీ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రివ్యూ చేస్తారని తెలిపారు. గత ఆర్థిక


వివరాలు 2లో

# మాజీ అగ్నివీర్లకు 10% రిజర్వేషన్లు

- సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ చీఫ్‌ల ప్రకటన



**తెలంగాణ వీణ, న్యూఢిల్లీ, జూలై 11:** అగ్నిపథ్ పథకంపై విమ ర్శలు వెల్లువెత్తుతున్న క్రమంలో సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, సీఆర్ పీఎఫ్ అధిపతులు కీలక ప్రకటన చేశారు.కేంద్ర హెూం శాఖ నిర్ణయాన్ని అనుసరించి, కానిస్టేబుల్ నియామకాల్లో మాజీ అగ్నివీర్లకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్టు వెల్లడిం చారు. భవిష్యత్తులో చేపట్టే రిక్రూట్‌మెంట్లలో ఈ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. అలాగే వయస్సు, శరీర దారుఢ్య పరీక్షల్లో సైతం వారికి మినహాయింపు ఉంటుందని చెప్పారు. అయితే వారిని నియమించిన తర్వాత కన్వర్షన్ ట్రైనింగ్ ఉంటుందన్నారు. తొలి ఏడాది బ్యాచ్‌లకు వయసు మినహాయింపు అయిదేండ్లు, తర్వాతి ఏడాది బ్యాచ్‌లకు మూడేండ్లు ఉంటుందని చెప్పారు.




- ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి తల్లిదండ్రులపై వేటకత్తితో దాడి
- భార్యను దూరం చేశారన్న కక్షతో నరికి చంపిన వైనం
- గాఢ నిద్రలో ఉండగా ఘాతుకం
- భార్య, ఆమె సోదరుడిపైనా దాడి.. తీవ్రగాయాలు
- వరంగల్ జిల్లా పదహారు చింతల్‌తండాలో ఘటన

2లో

# లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాలే కీలక సూత్రధారి: ఈడీ



**తెలంగాణ వీణ,న్యూఢిల్లీ, జూలై 11:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ అభియోగ పత్రంలో తెలిపింది 'లిక్కర్ పాలసీపై మంత్రుల కమిటీ ఏర్పాటనేది కట్టుకథ అని వివరించింది. సౌత్ గ్రూప్తో పాటు రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు రూ.100 కోట్లు ముడుపులిచ్చారు. వీటిలో కొంత భాగం నగదును 2022 అసెంబ్లీ ఎన్నికలకు కేజ్రీవాల్ వాడుకున్నారని తెలిపింది. బీఆర్ఎస్ నాయకురాలు కవిత సౌత్ గ్రూప్తో కలిసి కుట్ర పన్నారు. మధ్యవర్తితో నిధులను ఆప్కు అందించారు' అని ఈడీ తెలిపింది. ఇదిలా ఉండగా ఈ లిక్కర్ పాలసీ నుంచి తాను లబ్ధి పొందినట్లు ఎలాంటి ఆధారాలు లేవని కేజ్రీవాల్ చెప్తున్నారని, ఈడీ మాత్రం అన్ని ఆధారాలను కోర్టుల ముందు ఉంచుతోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ విమర్శించారు.

# జీవో 317 ప్రభావిత ఉద్యోగులకు ఊరట



**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై 11** : 'జీవో 317' ప్రభావిత ఉద్యోగుల్లో కొందరికి క్యాబినెట్ సబ్ కమిటీ ఊరట కలిగిం చింది. మంత్రి దామోదర నేతృత్వంలోని మంత్రు లు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కూడిన కమిటీ గురువారం సచివాయలంలో సమావేశమై దరఖాస్తులను పరిశీలించింది. స్పౌజ్, మెడికల్, మ్యూచువల్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖాధిపతులకు పంపా లని జీఏడీ అధికారులను ఆదేశించింది. డీఎస్సీ 2008 అభ్య ర్థులకు ఉద్యోగా లిచ్చే అంశంపై ఎలాంటి నిర్ణయం తీసు కోలేదు. 18న కమిటీ మరోసారి భేటీ కానున్నది. రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిరఘునందన్‌రావు,పీఆర్సీచైర్మన్‌శివశంకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని

# ఆశిస్తున్నా: కెటిఆర్




**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై 11** : చంద్రబాబు, నితీశ్ కుమార్ కు చెందిన పార్టీలు మద్దతు ఇవ్వకపోతే మోడీ ప్రభుత్వం గట్టెక్కేదే కాదు. ఆ విషయం అందరికీ తెలుసు. కాగా చంద్రబాబు నాయుడు తన డిమాండ్లను మోడీ ముందుంచి నెరవేర్చుకునే పనిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి రూ. 1 ట్రిలియన్ కోరారని సమాచారం. అంటే లక్ష కోట్ల రూపాయలు. ఈ వార్త బ్లూమ్ బర్గ్ వెబ్ సైట్ ప్రకటించింది. దానికి సంబంధించిన కథనాన్ని మనేకా దోశి అనే జర్నలిస్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.జర్నలిస్ట్ మనేకా ట్వీట్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. ప్రాంతీయ పార్టీలను గెలిపించుకుంటే కేంద్రంలో ఎలా చక్రం తిప్పొచ్చో దీని ద్వారా తెలుస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్నారన్నారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని తెలిపారు.లోక్ సభ ఎన్నికలు అయిపోగానే సింగరేణిని బిజెపి ప్రభుత్వం వేలం వేసిందన్నారు కెటిఆర్. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూములను తనఖా పెట్టేందుకు సిద్ధమైందన్నారు.

## తెలంగాణలో ఐదురోజులు

# భారీ వర్షాలు..!

- ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ



**తెలంగాణ వీణ, హైదరాబాద్,జూలై11:** తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మోస్తరు నుంచి భారీ వానలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఉత్తర తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు పడుతాయని.. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ప్రకటించింది.

# తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి గుడ్‌న్యూస్



2లో



# వడ్డీలూ చెల్లించలేని దుస్థితి: కిషన్‌రెడ్డి

**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై 11 :** వికసిత్ భారత్‌లో భాగంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను ఆవిష్కరించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. పేదవాడి ఇంట్లో టాయిలెట్ నుంచి చంద్రయాన్ వరకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ కేంద్రం ముందుకు సాగుతుందని తెలిపారు. గురువారం వాసవి బృందావన్ సభ్యుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు.తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రం కట్టుబటి ఉందని అన్నారు. కానీ గత ప్రభుత్వం హైదరాబాద్ అంటే హైటెక్ సిటే అనే విధంగా వ్యవహరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి హైదరాబాద్ నగరంపై ఒక ప్రణాళికే లేదని విమర్శించారు. తాను ఎప్పటికీ మీకు అందుబాటులో ఉంటానని, మీకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని అన్నారు. తనను గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఎప్పుడు ఎలాంటి సమయంలో నైన మీ సమస్యలు తీర్చేందుకు, మీ సవాళ్ళను పరిష్కరించేందుకు

వివరాలు 2లో

# యువతకు జాబ్స్ రాకుండా కేటీఆర్, హరీశ్‌రావు కుట్ర: మంత్రి పొన్నం




**తెలంగాణ వీణ,హైదరాబాద్:**హైదరాబాద్ యువతకు జాబ్స్ రాకుండా చేయాలని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం గాంధీ భవన్ లో ఆయన మీడియా మాట్లాడారు. ప్రతి పక్షాల ఉచ్చులో పడొద్దని ఆయన సూచించారు. అభ్యర్థులు చదువుకోవాల్సిన సమయాన్ని వృధా చేసుకోవొద్దని కోరారు. మేధావుల అభిప్రాయం తీసుకొని త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందన్నారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో రాజకీయ ఆట కోసం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హైదరాబాద్ ని మంత్రి కిషన్ రెడ్డి విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర మంత్రిగా ఉండి ఐదు ఏండ్లలో హైదరాబాద్ కు ఏం చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ లు మిత్ర పక్షంగా ఉండి హైదరాబాద్‌ను ఆగం చేసింది వాస్తవం కాదా? అని అన్నారు. అభివృద్ధిపై తమ మంత్రి వర్గంతో చర్చకు పిలిస్తే రాలేదని తెలిపారు. హైదరాబాద్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని వివరించారు.

# తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి గుడ్‌న్యూస్



**తెలంగాణ వీణ,హైదరాబాద్:** డిజిటల్ చెల్లింపులతో బస్ టికెట్లు ఇచ్చేలా ఆర్టీసీ గ్రేటర్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గూగుల్ పే, ఫోన్ పేతో పాటు క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా టికెట్లు జారీ చేయనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.అయితే తెలంగాణ వ్యాప్తంగా కాకుండా ముందుగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ఈ డిజిటల్ చెల్లింపులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ఐటిమ్స్ (ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్)లో లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేశారు. ప్రయాణికులు గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం, డెబిట్, క్రెడిట్‌కార్డులతో పాటు ఇతర డిజిటల్ చెల్లింపుల ద్వారా టికెట్లు పొందవచ్చు. ఇప్పటికే బండ్లగూడ డిపో పరిధిలో ఆర్టీసీ అధికారులు ఐటిమ్స్‌ను ప్రయోగాత్మకంగా పరిశీలించారు.ఐటిమ్స్ వినియోగంపై కండక్టర్లకు పూర్తి స్థాయిలో ట్రైనింగ్ ఇవ్వడంతో పాటూ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఎలాంటి సమస్యలు వస్తున్నాయనే విషయాన్ని అధికారులు గుర్తిస్తున్నారు. ప్రస్తుతం దిల్‌సుఖ్‌నగర్–పఠాన్‌చెరు (218) మార్గంలో ఐటిమ్స్‌తో డిజిటల్ పేమంట్ల ద్వారా టికెట్లు జారీ చేస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# వడ్డీలూ చెల్లించలేని దుస్థితి: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని వి మర్శించారు. ఆ అప్పులకు మిత్తులు కూడా కట్టలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టి వేసి, గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేయించిందని అన్నారు. కనీస అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్‌లకు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని అన్నారు. తెలంగాణలో అత్యధిక శాతం ప్రజలు హైదరాబాద్‌లోనే నివసిస్తున్నందున మౌలిక వసతుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రాధాన్యతల్ని మార్చుకుంటున్నాయన్నారు. డిఫెన్స్, ఐటీ, ఫార్మా, హెల్త్, లాంటి ప్రధానమైన రంగాలకు హైదరాబాద్ హబ్ గా ఉందని తెలిపారు. అది బ్యాలన్స్ లేకపోతే ముందు ముందు పెట్టుబడులు రావని తెలిపారు. ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన భారత్ త్వరలో మూడో స్థానానికి ఎగబాకనుందని ఆయ న ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా మోదీ ప్రభు త్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి గెలిచాక మోదీ బొగ్గు గనుల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారని తెలిపారు. దేశానికి ఈ రోజు బొగ్గు లైఫ్ లైన్ లాంటిదని, దేశంలో 85 శాతం పవర్ బొగ్గు ద్వారా ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు.

# తెలంగాణలో రూ.500 కోట్ల పెట్టుబడితో మైక్రోలింక్ నెట్ వర్క్స్ పరిశ్రమలు.. మంత్రి శ్రీధర్ బాబు

**తెలంగాణ వీణ,హైదరాబాద్,జూలై11:** అమెరికా టెలి కమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణాలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కు చెందిన పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రల క్లస్టర్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం నాడు మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి 'పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి



ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణాలో పెట్టుబడులకు అంగీకరించిందని శ్రీధర్ బాబు తెలిపారు. డేటా ట్రాన్స్ మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ గ్లోబల్ లీడర్‌గా ఉంది. ఇప్పుడా కంపెనీ పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వా మ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణాలో నైపుణ్యం ఉన్న సిబ్బందికి కొరతలేదని వెల్లడించారు.పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు, డైరెక్టర్ నమ్మిత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మరాజు చక్రవరం, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డా. డెనిస్ మొటావా, సియాన్ ఫిలిప్స్, జో జోగ్గి, అశోక్ పెర్సోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఉన్మాదం

- ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి తల్లిదండ్రులపై వేటకత్తితో దాడి
- భార్యను దూరం చేశారన్న కక్షతో నరికి చంపిన వైనం
- గాఢ నిద్రలో ఉండగా ఘాతుకం
- భార్య, ఆమె సోదరుడిపైనా దాడి.. తీవ్రగాయాలు
- వరంగల్ జిల్లా పదహారు చింతల్‌తండాలో ఘటన




**తెలంగాణ వీణ,చెన్నారావుపేట, జూలై 11:** కూతురి ప్రేమ, పెళ్లి వ్యవహారం ఆ దంపతుల దారుణ హత్యకు దారి తీసింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న తమను పెద్దల్లో పంచాయితీ పెట్టి విడదీశారని యువతి తల్లిదం డ్రులపై కక్ష పెంచుకున్న ఆ యువకుడు.. వారి పాలిట కాలయముడ య్యాడు. గాఢ నిద్రలో ఉన్న వారిపై వేట కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత మార్చాడు. ఇక ఈ దాడిలో ఆ యువకుడి భార్య, ఆమె సోదరుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. వరంగ ల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారుచింతల్ తండాలో జరిగిన గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణ ఘటన కలకలం రేపింది. పోలీసులు, గ్రామస్థుల తెలిపిన వివరాల ప్రకారం.. పదహారు చింతల్ తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ (40) బానోతు సుగుణ (35) దంపతులకు ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న ఆ దంపతుల కూతురు దీపిక హనుమకొండలోని పింగిళి కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం, కుమారుడు మదన్‌లాల్ అమీనాబాద్ మోడల్ పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. ఇక గీసుకొండ మండలం కొమ్మాలకు చెందిన మేకల నాగరాజు(బన్నీ) అనే యువకుడు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ ఆటోడ్రైవర్‌గా పని చేస్తూ.. నిత్యం గుండెంగ నుంచి నెక్కొండకు ఆటోను నడుపుతుంటాడు. అయితే గతంలో దీపిక అమీనాబాద్ మోడల్ పాఠశాలలో చదువుతున్న సమయంలో నాగరాజు తన ఆటోలో ఎక్కించుకొని పాఠశాల వద్ద దింపేవాడు. ఇలా దీపిక, నాగరాజుల మధ్య పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారింది. అనంతరం డిగ్రీ కోసం హన్మకొండకు వెళ్లిన దీపిక అక్కడే హాస్టల్‌లో ఉంటోంది.దీపికను పెళ్లి చేసుకున్న నాగరాజు..హన్మకొండలోని హాస్టల్‌లో ఉంటున్న దీపికను గత నవంబరులో హైదరాబాద్‌లోని ఓ దేవాలంలో రహస్య వివాహం చేసుకున్న నాగరాజు హైదరాబాద్‌లోనే నివాసం ఉంటున్న తన తల్లిదండ్రుల వద్ద ఉంచాడు. వారం రోజుల తర్వాత దీపిక తల్లి సుగుణ.. హాస్టల్ ఉందనుకున్న తన కూతురు కనిపించడం లేదంటూ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు చేసిన రెండు రోజుల తర్వాత తల్లిదండ్రు లను ఫోన్ చేసిన దీపిక.. తాను నాగరాజు అనే యువకుడిని వివాహం చేసుకున్నానని, ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నానని చెప్పింది. దీంతో దీపిక తల్లి సుగుణ హైదరాబాద్ లోని తన కూతురు వద్దకు వెళ్లి, నచ్చ జెప్పి ఇంటికి తీసుకొచ్చింది. అప్పటి నుంచి దీపిక తల్లిదండ్రుల వద్దే ఉంటోంది.భార్యను తన నుంచి విడదీశారని కక్ష కట్టి..సుగుణ కూతురు దీపికను హైదరాబాద్ నుంచి ఇంటికి తీసుకువచ్చిన తర్వాత.. దీపిక, నాగరాజు ప్రేమ, పెళ్లి విషయంలో ఇటు దీపిక తల్లిదండ్రులు, నాగరాజు పరస్పరం చెన్నారావుపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. దీంతో ఇరు కుటుంబాలకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి, పెద్దల సమక్షంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆ తర్వాత పెద్ద మనుషుల మధ్య పంచాయితీ నిర్వహించగా.. దీపిక, నాగరాజు ఎవరికి వారు విడిగా ఉండాలని తీర్మానించగా.. అందుకు ఇరు కుటుంబాల వారు అంగీకరించారు. ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లిపోయిన నాగరాజు.. ప్రేమించి పెళ్లి చేసుకున్న దీపికను తన నుంచి దూరం చేశారని దీపిక కుటుంబంపై కక్ష పెంచుకున్నాడు. నెల రోజుల క్రితం హైదరాబాద్ నుంచి మళ్లీ గుండెంగ గ్రామానికి వచ్చి తిరిగి ఆటో నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో పదహారు చింతల్‌తండాలో ఉన్న దీపిక ఇంటి వద్ద ఇటీవల రెక్కీ నిర్వహించాడు. పథకం ప్రకారం గురువారం తెల్లవారుజామున 1.30గంటల సమయంలో నాగరాజు వేట కత్తితో ద్విచక్ర వాహనంపై దీపిక ఇంటికి చేరుకున్నాడు. ఆ సమయంలో ఇంటి వరండాలో దీపిక, ఆమె తల్లిదండ్రులు శ్రీనివాస్, సుగుణ గాఢ నిద్రలో ఉన్నారు. ఇదే అదునుగా భావించిన నాగరాజు తొలుత సుగుణపై, ఆ తర్వాత శ్రీనివాస్‌పై, దీపికపై వేట కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. వారి కేకలు విని ఇంట్లో నిద్రిస్తున్న కుమారుడు మదన్‌లాల్ బయటకు వచ్చాడు. దాంతో అతనిపై కూడా నాగరాజు కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సుగుణ అక్కడికక్కడే మృతి చెందింది. దీపిక, మదన్‌లాల్ కేకలు వస్తూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. దాంతో చట్టు పక్కల వారు ఇళ్ల నుంచి బయటకు వచ్చి నాగరాజును అడ్డుకునే ప్రయత్నం చేయగా వారి వైపు కత్తి చూపుతూ అడ్డొస్తే అందరినీ చంపుతా అంటూ బెదిరిస్తూ.. అక్కడి నుంచి పరారయ్యాడు. ఆతర్వాత తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను నర్సంపేట ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అతడూ మృతిచెందాడు. దీపిక, మదన్‌లాల్‌ను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. తండావాసుల సమాచారంతో ఎస్ఐ గూడ అరుణ్‌కుమార్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.పోలీసుల అదుపులో నిందితుడు?జంట హత్యలకు కారకుడైన మేకల నాగరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. హత్యలు చేసి పరారైన నాగరాజు గుండెంగలోని ఓ పాఠశాలకు చేరుకుని కత్తితో చేయి కోసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అక్కడికి వెళ్లి నాగరాజును అదుపులోనికి తీసుకున్నట్టు సమాచారం. ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా చర్యలు చేపట్టారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీమ్, డాక్ స్వాడ్ బృందాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. డీసీపీ రవిందర్, నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, గూడూరు సీఐ బాబురావు. నెక్కొండ సర్కిల్ సీఐ చంద్రమోహన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్థుల ద్వారా హత్య జరిగిన తెలుకున్నారు. సీఐ రమణమూర్తి, ఖానాపురం ఎస్సై రఘుపతి, నర్సంపేట ఎస్సై ప్రవీణ్, గూడూరు ఎస్సై నగేష్., చెన్నారావుపేట ఎస్సై గూడ అరుణ్‌కుమార్ బందోబస్తును పర్యవేక్షించారు. ఇక దీపిక తల్లిదండ్రుల అంత్యక్రియలు గురువారం రాత్రి ముగిశాయి.కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసులతో వాగ్వాదంపదహారు చింతల్ తండాలో జంట హత్యకు పాల్పడ్డ నాగరాజును శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తండావాసులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నిందితుడిని ఉరితీయాలంటూ నినాదాలు చేశారు. నాగరాజును తమకు తక్షణమే అప్పజెప్పాలని పట్టుబట్టారు. ఉదయం 10గంటల వరకు గ్రామస్థులు ఆందోళన కొనసాగించడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొనగా బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా కృషి చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

# పన్నుల ఎగవేతపై సర్కారు సీరియస్..

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఆదాయం పెరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఎక్సయిజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, రవాణా తదితర పలు శాఖల అధికారులతో సమీక్ష సందర్భంగా పలు సూచనలు చేశారు. రాష్టానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. ఆదాయం తెచ్చి పెట్టే విభాగాలను అవసరానికి అనగుణంగా పునర్ వ్యవస్థీకరించుకోవాలన్నారు.

## రెవెన్యూ వసూళ్ళు ఆశాజనకంగా లేవు?

ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జూన్ చివరి వరకు వచ్చిన ఆదాయం ఆశించినంతటి స్థాయిలో ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి నెలా మంత్లీ టార్గెట్‌ను నిర్దేశించుకోవాలని, రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి నెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై స్వయంగా తానే సమీక్ష నిర్వహిస్తానని అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతీ శుక్రవారం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని తెలిపారు. బడ్జెట్‌లో స్పష్టంగా అంచనా వేసుకున్నా ఆ స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చుకోలేకపోవడానికి దారితీసిన పరిస్థితులపై అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## జీఎస్టీ వసూళ్ళపై నిక్కచ్చిగా ఉండాలి?

రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయాన్ని పెంచుకునే దిశగా చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. జీఎస్టీ రాబడిని పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, పక్కాగా ఆడిటింగ్ చేయాలన్నారు. జీఎస్టీ చెల్లింపుల ఎగవేత విషయంలో ఎవరినీ ఉపేక్షించాల్సిన అవసరం లేదని, నిక్కచ్చిగా పన్నులను వసూలు చేయాల్సిందేనని ఆదేశించారు. పెట్రోలు, డీజిల్‌పై 'వాట్' ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని, ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు పరిమిత కాలం పన్ను సబ్సిడీ విధానం అమలైందని, తిరిగి పన్నును వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఎలాంటి ప్రభావం పడిందో అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

## మద్యం రవాణాపై టెక్నాలజీతో నిఘా?

ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికీ ఆ మేరకు ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై ఆ శాఖ అధికారుల నుంచి సీఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని, నాన్–డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశముందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. డిస్టిలరీల నుంచి మద్యం పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రానికి గణనీయమైన స్థాయిలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్న ఎక్సయిజ్ శాఖపై ముఖ్యమంత్రి ఈ సమావేశంలో లోతుగా రివ్యూ చేశారు. అంచనాలకు మించి మద్యం రెవెన్యూ వసూలు కావాల్సి ఉన్నప్పటికీ దానికి భిన్నంగా తగ్గడంపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలపై కసరత్తు జరుగుతున్న సమయంలో సీఎం, ఈ రివ్యూ సమావేశాన్ని నిర్వహించడం గమనార్హం.

## రిజిస్ట్రేషన్ల ఆదాయం కూడా పెరుగుతుంది

రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్ విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ తదితర ప్రాజెక్టులతో జరిగే ప్రయోజనాలు, పెరిగే ఆర్థిక వనరులు తదితరాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని ముఖ్యమంత్రి భావించారు. రానున్న రోజుల్లో గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఇసుక రవాణాపై స్పెషల్ ఫోకస్?

ఇసుక, ఇతర ఖనిజ వనరుల (మైనింగ్) ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఎక్సయిజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కూడా హాజరై వివరాలు అందించారు. దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో ఆదాయాన్ని ఆర్జించే శాఖలకు సంబంధించిన అనేక అంశాలపై లోతుగా చర్చ జరిగింది.



# రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**తెలంగాణ వీణ,తొర్రూర్ రూరల్,జూలై11:**రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గురువారంతొర్రూర్ పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కి అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రైతులకు అనేక హామీలను ఇచ్చి తీరా గద్దెనెక్కి ఏడు నెలలు కావస్తున్నా ఇంత వరకూ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారు అని అన్నారు.ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంత వరకూ రైతు భరోసా క్రింద రైతులకు హామీ ఇచ్చిన మేరకు రూ.15వేలు చెల్లించకుండా కమిటీల



పేరుతో,ప్రజాభిప్రాయం పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులతో ఓట్లేయించుకుని డిసెంబర్ 9న రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి మళ్ళీ మాటమార్చి ఆగస్టు 15 అంటూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి కాలం వెళ్ల దీస్తూ రైతాంగాన్ని మరోసారి మోసం చేస్తున్నారు అని అన్నారు.కౌలు రైతులకు రూ.15వేలు,వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తామని హామీల మీద హామీలను గుమ్మించి అమలు చేయడం లేదని, రైతులను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ సర్కారు కు రైతుల ఉసురు తగులుతుంది అని,రేవంత్ రెడ్డి కి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీ లను, వివిధ రకాల ప్రజాప్రతినిధుల ను నయానో భయాన్నో తన పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు,రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా మండల వివిధ మోర్చాల బాధ్యులు,బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్ కాగు నవీన్ గంధం రాజు పప్పుశెట్టి సంతోష్,నడిగడ్డ సందీప్ నూకల నవీన్ శ్రీనివాస్ చారి శీలంశ్రీనాథ్,భాస్కరాచారినాగేష్, తేజస్,రాంమూర్తిలు పాల్గొన్నారు.

---

# బయ్యారంలో గుప్పుమంటున్న గుడుంబా

**- గుడుంబా స్టావారాలపై వరస దాడులు చేస్తున్న పోలీస్ యంత్రాంగం - సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గుడుంబా దాడులు - చెప్పి చూస్తాం మార్పు రాకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం - గార్ల బయ్యారం సిఐ రవికుమార్ - గుడుంబా పూర్తి నిర్మూలనపై సీఐ చర్యల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు**

**తెలంగాణ వీణ,బయ్యారం,జూలై11:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో బయ్యారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు




నిర్వహించారు.బయ్యారం గార్ల సీఐ రవి కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎస్సై ఉపేందర్ సారధ్యంలో గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడుల అనంతరం సిఐ మాట్లాడుతూ...చింతల్ తండా గ్రామంలో 3 కేసులు నమోదు చేయడం జరిగిందని,అలాగే 30 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని,1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని తెలిపారు.అంతేకాకుండా మండలంలో గుడుంబా స్తావరాలకు చోటు లేదని ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని,అలాగే మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేసి అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు.వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని, ఇక పై గుడుంబా రహిత మండలంగా ఉండబోతుందని సీఐ రవి కుమార్ తెలిపారు.

---

# పెద్ది శవ రాజకీయాలు మానుకోవాలి

**- ప్రభుత్వం మీద బురద జల్లడం బిఆర్ఎస్‌కి అలవాటే - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్**

**తెలంగాణ వీణ,చెన్నారావుపేట,జూలై11:** బాధిత కుటుంబాన్ని మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు.ఈ సందర్భంగా గోపా ల్ నాయక్ మాట్లాడుతూ..నింధితుడి పైన పలు సెక్షన్ ల కేసు నమోదు అయిందని అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శవ రాజకీయా లు మానుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.గత రాత్రి 16న చింతలగ్రామంలో గిరిజన కుటుంబం పైన జరిగిన హత్యని కాంగ్రెస్ పక్షాన ఖండిస్తున్నా అన్నారు. ఇలాంటి జంట హత్య జరగడం దురదృష్టకరమని బాధాకరమని ఇలాంటి సంఘటనలు సమాజానికి మంచివి కావని గోపాల్ నాయక్ అన్నారు.నిందుతుడి పైన పలుసెక్షన్లు 159/20/24, 333/103/ 109/49,25/ A కేసు నమోదు చేశారని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హత్య జరిగిన వెంటనే స్పందించి ఏసీపీ,డిసిపి,సిఐ లతో మాట్లాడి నిందితుడి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి అదేషించారని వెంటనే స్పందించిన పోలీసులు పలు సెక్షన్ ల క్రింద కేస్ నమోదు చేశారని



అన్నారు.హత్య జరిగిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేసారు.మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శవ రాజకీయాలు చేస్తున్నారని రాజకీయ లబ్ది కోసమే ప్రభుత్వంపైన బురద జల్లే కార్య క్రమం చేస్తున్నాడని అన్నారు.ఈ హత్యని దుండగుడు కావాలని చేసిన హత్య అని ప్రభుత్వానికి బాధ్యత వహించాలని అనడం సరి కాదని గోపాల్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు మధు సుధన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్,ఎంపీటీసీ రమా బాయి,మైబు సింగ్ రాథోడ్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్,నర్సు నాయక్,విజేందర్ తదితరులు ఉన్నారు.

---

# ఏరియా ఆసుపత్రి నుంచి నేను నా మిర్యాలగూడ కార్యక్రమం ప్రారంభం: ఎమ్మెల్యే బిఎల్ఆర్



**తెలంగాణ వీణ,మిర్యాలగూడ,జూలై11:** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమంలి పలు స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రి నుంచి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నేను నా మిర్యాలగూడ అని ప్రతిఒక్క మిర్యాలగూడ వాసి గర్వంగా చెప్పుకునే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దాలి అనే లక్ష్యంతో మొదట పట్టణ పారిశుధ్య కార్యక్రమాన్ని తీసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమం ఎంచుకోవడానికి ముఖ్య ఉద్దేశం వర్షాకాలంలో డ్రైనేజ్ ల మూలాన దోమలు అధికమై ప్రజలు విష రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి వాటిని నియంత్రించాలి అనే ఉద్దేశంతో మొదట ఈ పట్టణ పారిశుధ్య స్వచ్ఛంద కార్యక్రమం ఎంచుకోవడం జరిగింది.ఇదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కూడా నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పలు స్వచ్ఛంధ కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలు మన మిర్యాలగూడ వైపు చూసే విధంగా చేయాలి అనేది మా యొక్క ప్రథమ లక్ష్యం దానికి అధికారుల, ప్రజల సహకారం కూడా చాలా అవసరం మనం అందరం కలసి కట్టుగా, బాధ్యతగా పనిచేస్తూ ఉంటే మన నియోజకవర్గం పారిశుద్ధ్యంలో, విద్యలో,వైద్యంలో,సామాజిక న్యాయంలో ముందు ఉండే అవకాశం ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్వచ్ఛందంగా వచ్చిన లయన్స్ క్లబ్ వారికి,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి,హెల్త్ డిపార్ట్మెంట్ వారికి,పోలీస్ డిపార్ట్ మెంట్ వారికి,పారిశుధ్య కార్మికులకు,రెవెన్యూ డిపార్ట్ మెంట్ వారికి,జనమైత్రీ ఫౌండేషన్ వారికి, ఫోటో గ్రాఫర్స్ యునియన్ వారికి,కాంగ్రెస్ నాయకులకు,బిఎల్ఆర్ బ్రదర్స్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఈరోజు కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులలో ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుంది అని అన్నారు. ప్రతిఒక్కరూ వారి వారి వార్డులలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మాటలు చెప్పడమే కాకుండా..తాను ఆచరిస్తానంటూ పారిశుద్ధ్య కార్మికుడి అవతారమెత్తిన ఎమ్మెల్యే, పలు వార్డ్ లలో పారిశుధ్య కార్మికులతో డ్రైనేజ్ లు శుభ్రం చేశారు.ప్రజలిచ్చిన ఐదేళ్ల అవకాశాన్ని రాజకీయ నాయకుడిగా కాకుండా..ప్రజా సేవకుడిగా మిర్యాలగూడ అభివృద్ధి కోసం పని చేస్తా అని అన్నారు.

---



## పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**తెలంగాణ వీణ,తొర్రూర్ రూరల్,జూలై11:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో త్రాగు నీరు సమస్య తీర్చడం కొరకు 25.42 కోట్ల బడ్జెట్తో సుమారు 40 కిలోమీటర్ల మేర ఫైప్ లైన్ స్థానిక శాసన సభ్యురాలు మామిడాల రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని మున్సిపల్ ప్రజా ప్రతినిధులను అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ పనులకు కూడా త్వరలోనే పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తోరూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జనుగు సురేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, హనుమాన్ల తిరుపతిరెడ్డి,పెదగాని సోమయ్య, మండల అధ్యక్షులు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,పార్టీ శ్రేణులు,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనలు వెల్లువ



**తెలంగాణ వీణ,నెల్లికుదురు,జూలై11:**తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి కి మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టరు భూక్యా మురళి నాయక్ అభినందనలు తెలియ జేశారు.గురువారం హైదరాబాద్ లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ ఎమ్మెల్యే మురళి నాయక్ తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తూర్పు నిర్మల జగ్గారెడ్డి కి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ప్రేమోన్మాది దాడి బాధితులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**- సొంత ఖర్చులతో వైద్య సహాయం**
**- నిందితుడికి శిక్ష పడేలా చర్యలు**

**తెలంగాణ వీణ,చెన్నారావుపేట(నర్సంపేట),జూలై11:** చెన్నారా వుపేట మండల కేంద్రంలోని 16 చింతల తండాకు చెందిన దంపతులపై ప్రేమోన్మాది దాడి లో తల్లిదండ్రులను కోల్పోయిన దీపిక తన సోదరుడికి అండగా నిలిచిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ప్రేమోన్మాది దాడిలో తల్లిదండ్రులను కోల్పోయిన బాధితులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం,పోలీస్ వ్యవస్థ కనీసం బాధితులకు వైద్య సహాయం అందించలేని అద్వాన స్థితిలో ఉందని తెలియజేస్తూ ఆ బాధిత కుటుంబాన్ని అక్కున చేర్చుకొని అండగా నిలిచి హన్మకొండ లో ని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో బాధితుల ను చేర్పించి సొంత ఖర్చులతో వైద్య సహాయం అందిస్తున్నమన్నారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ తరపున బాధితుల కు మనోధైర్యం కల్పించి అండగాఉంటానని పూర్తి భరోసా కల్పిస్తానని తెలియజేయడం జరిగింది.



# త్వరలోనే దివ్యాంగులకు తీపి కబురు

● ఉన్నత విద్యా సంస్థల్లో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు, 5 ఏండ్ల వయస్సు సడలింపు జి ఓ కోసం కృషి ● వికలాంగుల ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై 11 :** వికలాంగుల హక్కుల చట్టం 2016, 32 సెక్షన్ ప్రకారం ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థల్లో, ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందే విద్యా సంస్థల్లో వికలాంగులకు 5 శాతం తగ్గకుండా రిజర్వేషన్లు కల్పించాలని, ఆయా విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గరిష్ఠ వయో పరిమితిని ఐదు సంవత్సరాలకు పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి జి.ఓ విడుదల చేయడానికి కృషి చేస్తున్నట్లు వికలాంగుల ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్నారు. గురువారం మలక్ పేట లోని వికలాంగుల సంక్షేమ శాఖ, సహకార శాఖ రాష్ట్ర కార్యాలయంలో మొదటి రోజు విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు వికలాంగులు పట్ల అత్యంత ప్రేమతో ఉన్నారని విద్య ద్వారానే వికలాంగుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమనే సంకల్పంతో ఉన్నారని త్వరలోనే విద్యలో రిజర్వేషన్లు అనే తీపి కబురు వస్తుందని ఆయన తెలియ జేశారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి


**తెలంగాణ వీణ,విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11:** వన్ టౌన్ నందు ఉన్న శ్రీ స్వామి వివేకానంద సంస్థలో ప్రతి నెల రెండవ గురువారం ఉచితంగా బి .పి , షుగర్ వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. ఈరోజు వైద్య శిబిరంలో డాక్టర్. సూర్య తేజ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, అందరూ ఆరోగ్య పట్ల జాగ్రత్తగా ఉండాలని, క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, తగిన వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, పుండరీ కాక్షయ్య , కమల ప్రియ , మౌనిక, సాయి, రవి పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో లైట్ హౌస్ నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ

**తెలంగాణ వీణ,విశాఖపట్నం ప్రతినిధి, జూలై 11:** 89 వార్డ్ పరిధిలో కొత్తపాలెం వద్ద నూతన రెస్టారెంట్ లైట్ హౌస్ ను జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ మంచి వాతావరణం లో ఏర్పాటు చేశారని అన్నారు విభిన్న రుచులు కోరుకొనే వారికి అందుబాటులోకి మంచి రెస్టారెంట్ అని నిర్వాహకులు తెలిపారు.. కార్యక్రమంలో నిర్వాహకులు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చామనపల్లిలో కేంద్రమంత్రి బండి సంజయ్జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ,కరీంనగర్ రూరల్, జూలై11:** బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా చామనపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది మరియు త్రిమూర్తి నగర్ వద్ద చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. బిజెపి నాయకులు సంకరి సతీష్, దాడి సుధాకర్, దూడెం శ్రీనివాస్, గుర్రం కమలాకర్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ పటేల్ ,దాసరి మహేష్, గొంతుకు మాధవ్, మైపాల్ రెడ్డి, బత్తిని వికాస్, దూడెం రమేష్, మల్లెత్తుల దేవేందర్, సునీల్ యాదవ్, సంతోష్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేష్, అరవింద్, తదితరులు బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ స్టేట్ టీఎన్జీవో జేసీలో టీసిటీ ఎన్జీవోస్ సంఘానికి సభ్యత్ ఇవ్వండి...

**తెలంగాణ వీణ,హైదరాబాద్, జూలై11:** తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘానికి తెలంగాణ టీఎన్జీవోస్ జాయింట్ యాక్షన్ కమిటీ లో సభ్యత కల్పించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ టీఎన్జీవోస్ కేంద్ర ఉద్యోగ భవనము లో తెలంగాణ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముజీబ్ లకు కలిసి తెలంగాణ టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన ఒక రిప్రజెంటేషన్ అందజేస్తూ వారికి పూలమాలలతో శాలువాలతో భారీ ఎత్తున సన్మానం చేసి ఈ సందర్భంగా వారితో రౌండ్ టేబుల్ సమావేశం జరిపి ఈ సందర్భంగా తెలంగాణ టిసిటిఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఎన్జీవోస్ సంఘం స్థాపించబడినప్పటి నుండి ఇప్పటివరకు మా సంఘం పక్షాన అన్ని



రకాల సహాయ సహకారాలు టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘం నాయకులు ఇచ్చిన పిలుపును అందుకొని ప్రతి కార్యక్రమం లో వారితో అడుగుజాడలలో నడుస్తూ ఇప్పటివరకు టీఎన్జీవో సంఘానికి అన్ని రకాలుగా సహకరించి నా తెలంగాణ టిసిటిఎన్జీవో సంఘానికి సభ్యత కల్పించి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని టిఎన్జీవో సంఘము అధ్యక్షులు మారం జగదీశ్వర్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ముజీబ్ లకు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ టి సి టీఎన్జీవోస్ సంఘానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని మరియు మా యొక్క తెలంగాణ జేఏసీ సమావేశంలో అందరితో మాట్లాడి టి సి టీఎన్జీవో సంఘానికి సభ్యత కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు సంఘ నాయకులు జి భిక్షపతి మహమ్మద్ ముజీబ్ హుస్సేన్ హరికృష్ణ సాయి కృష్ణ ఎన్వి రమేష్ జి ప్రభాకర్ గోపి కిషోర్ ప్రవీణ్ పి శ్రీనివాస్ మహ్మద్ అఖిల్ మహమ్మద్ ఫహీమ్ జనగాం శ్రీనివాస్ షేక్ ఖాజా జమ్మిలో దిన్ రమేష్ అయ్యాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం

● రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ ● నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**తెలంగాణ వీణ,హనుమకొండ, జూలై 11 :** మన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులుకొండ సురేఖ పిలుపునిచ్చారు. వనమహోత్సవం గురువారం వజ్రోత్సవం లో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రివర్యులు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనోమ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిశ్రీమత, అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యం, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు అడవులకు పోవాలంటే అడవిలో పండ్ల మొక్కలు విరివిగా నాటాలని అడవి శాఖ అధికారులకు దేశాలు జారీ చేశామని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవునికి కూడా ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిర్మూలించడంలో మార్పు స్వయంగా మన నుండే రావాలని, వివిధ వాణిజ్య దుకాణాల యజమానులతో సమావేశమై ప్లాస్టిక్ నియంత్రణ పట్ల వారిని జాగృతం చేసి అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో సెంట్రల్ మీడియన్, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, చెరువులు, కుంటలలో పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆక్రమణకు గురి



కాకుండా ప్రణాళిక బద్దంగా మొక్కలు నాటడం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వజ్రోత్సవం వన మహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నా మని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు.అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డిఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డిఎఫ్ ఓ ప్రసంగించినఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ టీజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు,ఆర్పీలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

● రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని 500 కోట్లతో అభివృద్ధి చేస్తా ● పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించడమే నా లక్ష్యం ● ఇంటిగ్రేటెడ్ డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటు ● నియోజకవర్గ అభివృద్ధి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులకు వినతి పత్రం అందజేసా ● గడిచిన పదేళ్ళలో కల్వ కుంట్ల కుటుంబం అవినీతిలో కూరుకుపోయింది..! ● 2004 ముందు కల్వకుంట్ల ఆస్తులు ఎంతో 2024లో వారి ఆస్తులు విలువ ఎంతో ప్రజల ముందు చెప్పే ధైర్యం ఉందా..?



**తెలంగాణ వీణ,హనుమకొండ, జూలై 11 :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా సమగ్ర అభివృద్ధికి అనేక ఆలోచనలు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గురువారం ఘనపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. గడిచిన 15 సంవత్సరాలుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సరైన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత ముఖ్యమంత్రి కి నియోజకవర్గ అభివృద్ధి పైన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి విన్నవించడం జరిగిందని పేర్కొన్నారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గం కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులు చేపట్టాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అందుకు అవసరమైన సిబ్బందిని నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఘనపురం నియోజకవర్గం ఒక రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిందేకానీ డివిజనల్ ఆఫీసులో పనిచేయడానికి ఇక్కడ సరియైన సౌకర్యాలు లేకపోవడం వలన ఆశించిన రీతిలో అధికారులు పనిచేయలేక పోతున్నారని, ప్రజలకు సరైన సేవలు అందడం లేదని అందుకని డివిజన్ కేంద్రంలో అన్ని కార్యాలన్నీ కలిపి సమీకృత కలెక్టరేట్ మాదిరిగా , ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి ప్రతిపాదన ఇవ్వడం జరిగిందన్నారు. చేశారు. మొత్తం 15 కార్యాలయాలను 50వేల ఎస్ఎఫ్టి లో నిర్మాణం చేసి ప్రజలందరికీ ఒకే దగ్గర నుండి సేవలందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్పష్టం చేశారు. సాగునీటి రంగానికి సంబంధించి స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్ నుండి నవాబుపేట రిజర్వాయర్ నుంచి వెళ్లే ప్రధాన కాలువ లైనింగ్ లేక ప్రతి సంవత్సరం పూడికతో కూడుకపోతుందని అన్నారు. త్వరలో మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు చేపట్టి లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఆర్ అండ్ బి కి సంబంధించిన ఆరు ప్రధాన రోడ్లను 125 కోట్లతో అభివృద్ధి చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి ప్రతిపాదన అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం కూడా సహకరించ లేదని మండిపడ్డారు. కేంద్రంలో ఉన్న బిజెపి గత పది ఏళ్లుగా అధికారంలో ఉండి తెలంగాణకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జాబ్ క్యాలెండర్ విడుదల చేయబోతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుందని త్వరలోనే రైతు రుణమాఫీ రైతు భరోసా రెండు కూడా అమలవుతాయని తెలిపారు. యువతను రెచ్చగొడుతున్న బిజెపి 10 ఏండ్ల కాలంలో రాష్ట్రంలో ఒక్కరికైనా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర బీజేపీ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రామును పేరు చెప్పి రాజకీయం చేసే బిజెపి నిరుద్యోగులకు మీరు చేసింది ఏమిటో చెప్పాలని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనునిత్యం విమర్శిస్తున్న బీఆర్ఎస్ 10 సంవత్సరాల అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలన్నారు. కుటుంబానికే పరిమితమైన అధికారం అవినీతి అహంకారం వల్లనే బీఆర్ ఎస్ ఓడిపోయిందని విమర్శించారు. రాజకీయ వలసల గురించి మాట్లాడే నైతికత మీకు లేదని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలను విలీనం చేసుకొని రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించింది బీఆర్ఎస్ అని విమర్శించారు.మళ్లీ ఏం ముఖం పెట్టుకొని వలసల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. రాజకీయ వలసల గురించి స్పీకర్ గాని కోర్టులు గాని వారి అభిప్రాయాలు తెలియజేస్తాయన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అవినీతి విపరీతంగా పెరిగిందన్నారు. శాఖలను పంచుకొని మరీ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్ ల ఆస్తులు 2014 ముందు ఎంత వున్నాయో 2024 లో ఎంతున్నాయో మీ ఆస్తి వివరాలు ప్రజలకు ముందుకు వచ్చి వెల్లడించే ధైర్యం ఉందా అంటూ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సరికాదన్నారు. బి ఆర్ ఎస్ నాయకత్వం పైన నమ్మకం లేకనే కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పార్టీ పునర్నిర్మాణం పైన దృష్టి పెట్టాలన్నారు. లేదంటే బిఆర్ఎస్ కనుమరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా మెజారిటీ సీట్లలో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- డిజెఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్**

**తెలంగాణ వీణ, ఉప్పల్:** సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కోచింగ్ సెంటర్లు దోచుకుంటున్నాయని చెప్పడం పై నగరంలో ప్రవేట్ కోచింగ్ సెంటర్ల దోపిడీ ఎలా జరుగుతుందో తెలుసుకోవచ్చని దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్( డీజే ఎస్ ఎఫ్) రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన డిజెఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బొజ్జ రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం కట్టడి చేయాలని, అలాగే అదనంగా స్టడీ సర్కిలను విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, ఒక్కో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లో లెక్కకు మించి కోచింగ్ సెంటర్లు రాష్ట్రంలో అధికమయ్యాయి, ఒక్క కోచింగ్ సెంటర్లో లెక్కకు మించి నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగ



నోటిఫికేషన్ ల కోసం వేచి చూసి పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చేదు అనుభవాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు వేల రూపాయలు కోచింగ్ ల పేరిట వసూలు చేస్తూ నిరుద్యోగ జీవితాలతోఆటలాడుతున్నారని పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లలో మెరుగైన సేవలు అందించడంలో కోచింగ్ సెంటర్లు విఫలం అవుతున్నాయని ఆరోపించారు.పోటీ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరిన ప్రభుత్వం స్పందించడం లేదని బొజ్జ రాకేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపోటీ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా,ధర్నాలు చేస్తున్న వారి పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూసి కూడా విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి చూపుతుంది,కొన్ని కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు నిరుద్యోగులను పావులుగా వాడుకొని వారి యొక్క భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేయడానికి నీచ పద్ధతిని ఎంచుకుంటున్నారన్నారు. అనుమతి లేని కోచింగ్ సెంటర్ల పై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తగు కఠిన చర్యలు తీసుకొని , అలాగే విద్యార్థుల యొక్క పోటీ పరీక్షలను వాయిదా వేసి రాష్ట్ర ప్రభుత్వం వారికి సరి అయిన న్యాయం చేయాలని దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. విద్యార్థి నాయకులు, ఉప్పల్ డిజె ఎస్ ఎఫ్ ఇన్చార్జి మజిత్, డీజే ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సహకార యునియన్ లిమిటెడ్ చైర్మెన్‌గా మానాల



**తెలంగాణా వీణ.హైదరాబాద్:** రాష్ట్ర సహకార యూ నియన్ లిమిటెడ్ చైర్మెన్ గా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు మానాల మోహన్ రెడ్డి గురువారం పదవీ భాద్యతలు చేపట్టారు.హైదారాబాద్ లోని సహకార యూనియన్ లిమిటెడ్ కార్యాలయం లో పూజలు నిర్వహించి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చైర్మెన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని,తమ పై నమ్మకంతో తమకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.జీవన్ రెడ్డి.షబ్బీర్ అలీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈ రవత్రి అనిల్.మాజీ ఎం పీ మధు యాష్కీ గౌడ్.రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య.ప్రభుత్వ విప్.వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి. వినయ్ రెడ్డి.బాల్కొండ సునీల్ ఏ. ఐ.సి.సి.రోహిత్ చౌదరి.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ తహీర్ బిన్ హందన్. ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాలరాజు. మార్కపెడ్ చైర్మెన్ మార గంగారెడ్డి.గడుగు గంగాధర్.నగేష్ రెడ్డి.అరికెల నర్సరెడ్డి.నగర అధ్యక్షులు కేశ వేణు నిజామాబాద్ జిల్లాకు సంబందిన వివిధ మండలాల నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## అంకుర ఆసుపత్రి ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి





**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించే ఆసుపత్రులు అందుబాటులోకి రావడం శుభపరిణామం అని అన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ, కూకట్ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంకుర 120 పడకల ఆసుపత్రి ని ప్రారంభించిన తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ.మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యమే ధ్యేయంగా నిర్మించిన అంకుర ఆసుపత్రిని ప్రారంభించినందుకు సంతోషంగా ఉందని అన్నారు మంత్రి దామోదర రాజనర్సింహ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందించే ఆసుపత్రులు నిర్మించడం శుభ పరిణామమని తెలిపారు.అంకుర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం మాట్లాడుతూ, తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,ఒరిస్సా రాష్ట్రాలలో మొత్తంగా 14ఇంటర్నేషనల్ ఆసుపత్రులు నెలకొల్పామని,2011 లో మొదటగా హైదారాబాద్,కూకట్ పల్లి లో ప్రారంభం అయిన ఆంకుర ఆసుపత్రి మరో బ్రాంచి నీ ఇక్కడే ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని వయస్సులు గల వారికి సేవలు అందించేందుకు అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధునాతన సామగ్రిని అందుబాటులో ఉంచామని ఈ సందర్భంగా తెలిపారు.

## జింకలవాడ ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే





**తెలంగాణవీణ,కూకట్ పల్లి:** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మరియు అధికారులతో కలసి ఫతేనగర్ డివిజన్ లోని జింకలవాడ ప్రభాకర్ రెడ్డి నగర్ బస్తీ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభాకర్ రెడ్డి నగర్ జింకలవాడ సరిహద్దులో ఉన్న, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురౌతుందని, ఈ భూమిని సర్వే చేయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయమని, ఈ ప్రభుత్వ భూమి నందు బౌండరీలు పెట్టాల్సిందిగా ఎమ్మార్వో అర్ ఐ లను ఆదేశించారు.

## వినాయక నగర్, వాజ్పేయి నగర్ రైల్వే వంతెన పరిష్కారం కోసం రైల్వే అధికారులతో ఎంపీ ఈటెల పర్యటన





**తెలంగాణవీణ, మల్కాజ్గిరి:** వినాయక్ నగర్ డివిజన్లో రైల్వే వంతెన సమస్యల పరిష్కారం కోసం ఎంపీ ఈటల రాజేందర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తో పాటు రైల్వే అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. వాజ్పేయి నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్య వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కార్పొరేటర్ ఎంపీ కి వివరించారు. అక్కడ చేపట్టబోయే ఆర్ యు బి నిర్మాణానికి సంబంధించిన వివరాలను సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్ రైల్వే అధికారులు ఎంపీకి వివరించారు. అనంతరం రామకృష్ణాపురం వంతెన వెడల్పు చిన్నగా ఉండడంతో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ మరో వంతెన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని ఎంపీ అభిప్రాయపడ్డారు.ఆనంద్ బాగ్ ఆర్ యు బి వద్ద స్థానిక ప్రజల అవసరాల కోసం ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేయాలని ఎంపీ రైల్వే అధికారులను కోరారు. గతంలో ఇక్కడ రైల్వే అధికారులు ఎంఎంటిఎస్ రైల్వే స్టేషన్ నిర్మాణానికి సంబంధించి ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే తాజాగా మరోసారి పరిశీలించి ప్రజల అవసరాలు తీర్చాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మి,మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ , స్టేట్ BJYM మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, సీనియర్ నాయకులు వడ్డీ సుబ్బారావు , బాల్ లింగం , వి కే మహేష్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్ , సాయి సురేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## యాదవ నగర్ సిద్ధి వినాయక ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారి మకర తోరణానికి ఎమ్మెల్యే విరాళం

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** యాదవ నగర్ సిద్ధి వినాయక ఆలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మర్రి మమత గురువారం కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన మహాలక్ష్మి అమ్మవారికి మకర తోరణానికి 75 వేల రూపాయల ను విరాళంగా ఆలయ ప్రతినిధులకు అందజేశారు. అదేవిధంగా స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ సైతం అమ్మవారి మకర తోరణానికి 11 వేల 116 రూపాయలను విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మేకల రాము యాదవ్, జెఎసి వెంకన్న ,శ్రీరాములు యాదవ్, బైరు అనిల్, కిట్టు, నర్సింగ్ రావు, లక్ష్మణ్ యాదవ్, అనిత, శైలజ, వరలక్ష్మి, లీల తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బండి రమేష్

**తెలంగాణవీణ, కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ లో జగన్నాథ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి, తొమ్మిది రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా, ఐదో రోజు న గురువారం బలరాముడు, సుభద్ర, జగన్నాథుడికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు, ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ, స్వామివారి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పించాల్సిందిగా బండి రమేష్ కు వినతిపత్రం అందజేశారు, దీనిపై సానుకూలంగా స్పందించిన రమేష్, అధికారులతో మాట్లాడి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్పారెడ్డి, లక్ష్మణ్, శ్రీకాంత్ పటేల్, నరేంద్ర, మోడీ రాజ్ అనిల్ రామ్మోహన్రావు ,అస్లాంలు పాల్గొన్నారు.



## బోనాల పండుగ ఏర్పాట్లకు అధికారులతో కార్పొరేటర్ శ్రావణ్ సమావేశం



**తెలంగాణ వీణ,మల్కాజిగిరి:** మల్కాజిగిరిలో శ్రీ కొజ్జాయిని మహంకాళి అమ్మవారి బోనాలకు ఏర్పాట్లు కోసం వివిధ రకాల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించినట్లు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మల్కాజ్గిరి లో శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా గుడి వద్ద అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డిసి రాజు, మల్కాజ్గిరి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, డిటేకటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం ట్రాఫిక్ సీఈల్ ఏ డి ఈ యాదగిరి, హార్టికల్చర్ మహేశ్వరి, వాటర్ వర్క్స్ డి జి ఎం ఆశ్రీత , గుడి కమిటీ సభ్యులు.

## డివిజన్లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్ లెప్రసి కాలనీలో బోరు పాడైందని స్థానికులు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ దృష్టికి తీసుకురావడం జరిగింది కార్పొరేటర్ జలమండలి మేనేజర్ కలిసి తో కలిసి పరిశీలించి మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బాబు, అరుణ్, కిషోర్, అబ్దుల్ మజీద్, మధు గౌడ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌ని కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర డీజీపీ గా జితేందర్ నియామకం కావడంతో గురువారం రోజు డిజిపి కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసారు. శాలువ కప్పి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖ కిలక పాత్ర పోషిస్తుందని బీర్ల ఐలయ్య అన్నారు.

## ఏఐసిసి కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం





**తెలంగాణా వీణ, హైదారాబాద్:** తెలంగాణా రాష్ట్ర టి జి ఐ ఐ సి కార్పొరేషన్ చైర్మెన్‌గా నిర్మల జగ్గారెడ్డి పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ మాజీ ఎం పి మధు యాష్కీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సుదర్శన్ రెడ్డి లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదగిరిగుట్టలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదినలు





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్టలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు జన్మదిన వేడుకలలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు శాలువా కప్పి పుష్పగుచ్ఛంఇచ్చి అనంతరం కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ సభ్యులు రేగు బాల నర్సయ్య యాదగిరిగుట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ యాదగిరి గుట్ట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, యాదగిరిగుట్ట ప్రధాన కార్యదర్శి ముక్కర్ల శ్రీశైలం యాదవ్ మరియు వల్లాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# అలంకారప్రాయంగా "రైతు వేదిక" భవనం!


- బందెల దొడ్డిని తలపిస్తున్న వైనం
- ఈ వేదిక వినియోగంలోఉందా లేదా?
- ప్రాంగణంలో ఏవుగా పెరిగిన పిచ్చి మొక్కలు
- మరుగుదొడ్లు చుట్టూ అదే పరిస్థితి
- అలంకార ప్రాయంగా నీటి కుళాయిలు
- ఊడిపోయి వేలాడుతున్న స్విచ్ బోర్డులు
- భవనానికి పగుళ్లు.. ఊడిపోతున్న ప్లాట్ ఫాం ప్లేట్లు - లక్షలు పెట్టి కట్టారు లక్షణంగా వదిలేశారా?
- రైతు సమస్యలపై చర్చించే మందిరాన్ని గాలికి వదిలేశారా అంటూ ప్రజల విసుర్లు













**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(తెలంగాణ వీణ):** రైతులను రారాజులను చేస్తాం.. వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడతాం.. అన్నదాతల అభివృద్ధి ప్రధాన లక్ష్యం అంటూ పలు వేదికలపై ప్రజాప్రతినిధులు తీయటి మాటలు తీయటి మాటలు చెప్పడానికి వింటూనే ఉంటాం.. కానీ ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారనేది.. ఒకసారి రైతు వేదికల దుస్థితిని చూస్తే తెలుస్తోందని పలువురు వ్యాఖ్యానించడం విమర్శలకు తావిస్తున్న పరిస్థితి నెలకొంది. వ్యవసాయ సీజన్ సందర్భంగా రైతులకు వివిధ పంటలపై అవగాహన కల్పించేందుకు సమస్యలపై చర్చించేందుకు అందుకుగాను ప్రత్యక్షంగా వేదికలు ఉండాలని ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసిందే. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం కేంద్రంలో కూడా పలు ప్రాంతాల్లో రైతు వేదికల నిర్మాణాలు జరిగాయి. మున్సిపల్ పరిధిలోని గంగాబిషన్ ఏరియాలో ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద 22 లక్షల రూపాయలతో రైతు వేదిక నిర్మాణం చేపట్టి అన్ని సౌకర్యాలతో ముస్తాబు కూడా చేయడం జరిగింది. ముస్తాబైన రైతు వేదికను 2021వ సంవత్సరంలో ఏప్రిల్ 7వ తేదీన అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. కొన్ని నెలలపాటు వేదిక మందిరంలో రైతులకు సంబంధించిన సమావేశాలు కూడా జరిగినప్పటికీ తర్వాత కాలక్రమేనా సమావేశాలు తగ్గడం మూలంగానే రైతు వేదికల అందం కళ తప్పిందని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. బిఆర్ఎస్ హయాంలో జరిగిన రైతు వేదికల నిర్మాణం అనతి కాలంలోనే వెలవెల పోయినట్లుగా కొంతమంది రైతులు బహిరంగంగా పేర్కొనడం గమనించాల్సిన విషయం. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ హయాంలోనైనా రైతు వేదికలు అన్నదాతలకు సక్రమంగా ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పిచ్చి మొక్కల మధ్య రైతు వేదిక...

గంగాబిషన్ బస్తీ ఏరియాలో రైతు వేదిక పిచ్చి మొక్కల మధ్య దర్శనం ఇవ్వడం విచారకరం. నాలుగు వైపులా పనికిరాని చెట్లు వెలసి అవి ఏవుగా పెరగడంతో రైతు వేదిక భవనం కళ తప్పినట్లుగా కనిపిస్తోంది. అంతేకాకుండా మరుగుదొడ్ల చుట్టూ కూడా పిచ్చి మొక్కలు పెరిగి కమ్మేస్తున్న పరిస్థితి నెలకొంది. పెరిగిన చెట్లను తొలగించి అన్నదాతలకు రైతు వేదిక ఉపయోగపడే విధంగా చూడాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### వేలాడుతున్న విద్యుత్ స్విచ్ బోర్డులు...

రైతు వేదిక మందిరానికి అమర్చిన విద్యుత్ వైరింగ్ ప్రమాదకరంగా మారడంతో పాటు స్విచ్ బోర్డులు ఊడిపోయి వేలాడుతున్నాయి. మంచినీటి బోరుకు సంబంధించిన సర్వీస్ వైర్ సైతం కిందనే పరచడం వల్ల ప్రమాదం పొంచి ఉన్నది. అధికారులు వెంటనే స్పందించి వేలాడి కనబడుతున్న స్విచ్ బోర్డులకు మరమ్మత్తులు చేయాలని పలువురు కోరుతున్నారు.

### అలంకార ప్రాయంగా నీటి కుళాయిలు..

రైతు వేదిక ఆవరణలో నీటి వసతి కల్పించడానికి ప్రత్యేకంగా కరెంటు బోరు వేయడం జరిగింది. ఈ బోర్ తో పాటుగా నీటి కులాయిలను సైతం ఏర్పాటు చేశారు. ఈ కుళాయిలు సరిగా వినియోగంలోకి లేకపోవడం వల్ల వెలవెల పోవడంతో పాటు మరమ్మతులకు గుర్రై అవకాశం లేకపోలేదు.

### పర్యవేక్షణ లేకపోవడమేనా..!

లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదిక భవనంపై పర్యవేక్షణ లేకపోవడం వల్లనే అద్వాన స్థితికి దారి తీసినట్లుగా కనబడుతుందని పలువురు పేర్కొంటున్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరంగా ఉంటే రైతు వేదికలు అందంగా కనబడతాయని మహిళ రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అద్వానంగా ఉన్న రైతు వేదికలను మెరుగుపరిచే విధంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### రైతు వేదికలపై పర్యవేక్షణ తప్పనిసరి...

రైతులకు అన్ని రకాలుగా ఉపయోగపడే రైతు వేదికలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అయితే అట్టి వేదిక భవనాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటే కళకళలాడుతాయని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు తెలిపారు. అపరిశుభ్రంగా ఉన్న రైతు వేదికలను వ్యవసాయ శాఖ అధికారులు శుభ్రం చేయించాలని కోరారు. త్వరలో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు పేర్కొన్నారు.

### శుభ్రం చేయిస్తాం

మున్సిపల్ పరిధిలోని గంగాబిషన్ బస్తి ఏరియా సమీపంలో ఉన్న రైతు వేదిక అపరిశుభ్రంపై వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు నువివరణ కోరగా రెండు రోజుల్లో శుభ్రం చేయిస్తామని తెలిపారు.

## ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ ప్రజాపాలన....

**- దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్**

**తెలంగాణ వీణ,ఉప్పల్:** కాంగ్రెస్ ప్రజా పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందని దళిత జన సమితి (డిజెఎస్) రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ ఆరోపించారు. ఈ మేరకు బొజ్జ రమేష్ ఓయూలో మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై విద్యార్థులు ధర్నా చేస్తుంటే చిత్రీకరించడానికి వెళ్ళిన జర్నలిస్టులను తిడుతూ, లాక్కుని వెళ్ళి మరీ అరెస్టులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. గుంపు మేస్త్రి. నాడు.. "ఛానళ్ళు ఉన్నాయి కదా అని లోఫర్ గాళ్ళు వార్తలు రాస్తే, పండబెట్టి తొక్కి నార తీస్తానని" మీడియా ముఖంగా జర్నలిస్టులను బూతులు తిట్టిన రేవంత్ రెడ్డి నేడు అధికారం వచ్చేసరికి అహంకారంతో అదే పాటిస్తున్నాడని పేర్కొన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు.జర్నలిస్టులపై కాంగ్రెస్ సర్కార్ దాడిని డిజే ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగుల డిమాండ్ ను నెరవేర్చాలని బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు.



## ఓయూలో ఘనంగా హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు..




**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణలోని 100 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా యూనివర్సిటీలో గౌరవనీయులు శ్రీ బండి సంజయ్ కుమార్ భారతదేశ హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గారి జన్మదినన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది బండి సంజయ్ కుమార్ అంచలంచెలుగా ఎదుగుతూ సంఘ్ స్వయం సేవక్......శిశుమందిర్ విద్యార్థి.....విద్యార్థి పరిషత్ నాయకుడు.....యువమోర్చ కార్యకర్త....బిజెపి సాధారణ కార్యకర్త....ఒక కార్పొరేటర్ నుండి కరినగరం పార్లమెంట్ సభ్యులు గా.....తెలంగాణలో బీజేపీ ఎక్కడుంది అన్న నోటితోనే బీజేపీ జపం చేసేలా చేసి,పట్నం వరకే పరిమితమైన పార్టీని పల్లెపల్లెకు తీసుకచ్చిన రాష్ట్ర అధ్యక్షులుగా ....బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా.....మరోసారి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గా గెలిచి కేంద్ర నాయకత్వం గుండెల్లో నిలిచి నేడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా...అంచెలంచెలుగా ఎదుగుతూ కార్పొరేటర్ నుండి పార్లమెంటు సభ్యుడిగా కేంద్ర మంత్రి గా సంజయన్న ప్రస్థానం.మన ప్రియతమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, హిందూ టైగర్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గౌరవనీయులు శ్రీ బండి సంజయ్ కుమార్ అన్న గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు జాడి రమేష్. సతీష్. గౌరీష్ సందీప్ స్వామి. ఆంజనేయులు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



# హైబ్రిడ్ మోడల్‌కు ప్రతిపాదన



ఛాంపియన్స్ ట్రోఫీ వేదికలు మార్చాలంటూ ఐసిసికి బిసిసిఐ విజ్ఞప్తి ముంబయి: వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీకి బిసిసిఐ అభ్యంతరం తెలిపింది.వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో ఛాంపియన్‌ట్రోఫీ షెడ్యూల్ ముసాయిదాను పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) ఇప్పటికే ఐసిసికి సమర్పించింది. అయితే, ఈ షెడ్యూల్‌కు బిసిసిఐ ఆమోదం తెలపలేదు. గత ఆసియా కప్ టోర్నీ మాదిరిగానే ఛాంపియన్స్ ట్రోఫీని కూడా హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలనే ప్రతిపాదనలను ఐసీసీ ఎదుట బిసిసిఐ ఉంచినట్లు సమాచారం. భారత్ మ్యాచ్‌లను వేరే ప్రాంతానికి తరలించి.. మిగతా వాటిని పాక్ వేదికగానే నిర్వహించుకొనే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే పాకిస్థాన్‌కు తమ జట్టును పంపించేది లేదని.. భారత్ ఆడే మ్యాచ్‌ల వేదికలను మార్చాల్సిందేనని బిసిసిఐ పట్టుబట్టినట్లు బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించాయి. ఇప్పటికే టోర్నీకి సంబంధించి ముసాయిదా షెడ్యూల్‌ను పాక్ సిద్ధం చేసింది. భారత్ ఆడే మ్యాచ్‌లకు ముసాయిదా షెడ్యూల్‌లో పాక్ లాహోర్ స్టేడియాన్ని కేటాయించింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లన్నీ అక్కడే జరుగుతాయని పేర్కొంది. అయితే, భద్రతాపరమైన సమస్యల నేపథ్యంలో అసలు పాక్‌కే వెళ్లకూడదనే కృతనిశ్చయంతో బిసిసిఐ ఉంది. దీంతో భారత్ ఆడే వేదికలను శ్రీలంక లేదా దుబారుకు మార్చాలనే కండీషన్‌ను పెట్టింది. ఎనిమిది జట్లతో కూడిన ఈ టోర్నీ వన్డే ఫార్మాట్‌లో జరగనుంది. చివరిసారిగా ధోనీ నాయకత్వంలో భారత్ 2013లో ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకొంది. ఇప్పుడు మరోసారి రోహిత్ నాయకత్వంలో బరిలోకి దిగనుంది. **శ్రీలంక షెడ్యూల్ ఇదే..** జింబాబ్వే పర్యటన ముగిసిన వెంటనే టీమిండియా శ్రీలంక పర్యటనకు బయల్దేరనుంది. ఈ పర్యటనలో భాగంగా భారత జట్టు శ్రీలంకతో మూడేసి టి20లతో పాటు మరో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. జింబాబ్వే పర్యటనలో ఉన్న భాగంగా భారత్ ఐదు టి20ల సిరీస్ ఆడుతోంది. జులై 14తో ఈ సిరీస్ ముగుస్తుంది. అనంతరం ఈ నెలాఖరులో భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌కు సంబంధించిన మ్యాచ్‌ల వివరాలను బిసిసిఐ ప్రకటించింది. టి20 మ్యాచ్‌లన్నీ పల్లెకెలెలో, వన్డే మ్యాచ్‌లు కొలంబోలో జరగనున్నాయి. ఈ పర్యటనకు భారత కోచ్‌గా గౌతమ్ గంభీర్ వ్యవహరించనుండగా.. ఆ టోర్నీలో ఆడే భారతజట్టును బిసిసిఐ ప్రకటించాలి ఉంది.షెడ్యూల్ టి20 సిరీస్, జులై 26 - తొలి టి20, జులై 27 - రెండో టీ20, జులై 29 - మూడో టీ20, వన్డే సిరీస్.. ఆగస్టు 1 - మొదటి వన్డే, ఆగస్టు 4 - రెండో వన్డే, ఆగస్టు 7 - మూడో వన్డే

# యూరో ఫైనల్‌కు ఇంగ్లండ్



సెమీస్‌లో నెదర్లాండ్స్‌పై 2-1గోల్స్‌తో గెలుపు బెర్లిన్(జర్మనీ): యూరో-2024 ఫైనల్లోకి ఇంగ్లండ్ జట్టు దూసుకెళ్లింది. బుధవారం రాత్రి జరిగిన రెండో సెమీస్‌లో ఇంగ్లండ్ జట్టు 2-1గోల్స్ తేడాతో నెదర్లాండ్స్‌పై విజయం సాధించింది.ఇంగ్లండ్ తరపున హారీ కేన్(18వ ని.లో) పెనాల్టీని గోల్‌గా మలచగా.. రెండో గోల్‌ను ఓలీ వాల్కటన్(90వ ని.)లో చేశాడు. ఇక నెదర్లాండ్స్ తరఫున ఏకైక గోల్‌ను సిమన్స్(7వ ని.)లో కొట్టాడు. మ్యాచ్ ప్రారంభమైన 7వ ని.లో నెదర్లాండ్స్ జట్టు ఒక గోల్ కొట్టి ఆధిక్యతలో నిలిచినా.. తొలి అర్ధభాగంలోనే ఇంగ్లండ్ జట్టు మరో గోల్ కొట్టి స్కోర్‌ను సమం చేసింది. ఇక రెండో అర్ధభాగం ముగింపులో ఇంగ్లండ్ మరో గోల్ కొట్టడం విజయం లభించింది. ఆదివారం రాత్రి జరిగే ఫైనల్లో ఇంగ్లండ్ జట్టు టైటిల్‌కై స్పెయిన్‌తో తలపడనుంది.

# గోల్ఫర్ అతిథికి పతకం ఖాయం



దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ జోస్యం న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో మహిళా గోల్ఫర్ అతిథి అశోక్ పతకం సాధించడం ఖాయమని దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ జోస్యం చెప్పాడు.భారత గోల్ఫ్ ఫెడరేషన్(పిజిటిఏ)కు అధ్యక్షునిగా ఉన్న కపిల్‌దేవ్ గురువారం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు, ఖర్చులు, నిధులను సక్రమంగా విడుదల చేస్తే యువ గోల్ఫర్లు వెలుగులోకి రావడం ఖాయమని అన్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో అతిథి అశోక్ పతకానికి చేరువై తృటిలో కాంస్య పతకానికి చేజార్చుకొని 4వ స్థానంతోనే సరిపుచ్చుకుందన్నారు. ఆ ఒలింపిక్స్‌లో 2స్ట్రోక్స్‌తో నెల్లి కొర్డా స్వర్ణ పతకం చేజిక్కించుకోగా. ఒక స్ట్రోక్స్ వ్యత్యాసంతో రజిత, కాంస్య పతకాలు అతిథికి చేజారాయని చెప్పుకొచ్చారు. ఇటీవలికాలంలో అద్భుత ప్రదర్శనతో అతిథి రాణిస్తోందని, దీంతో ఆమె వరుసగా రెండోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించిందన్నారు. ఆ స్థాయి ప్రదర్శనను పారిస్ ఒలింపిక్స్‌లోనూ కనబరిస్తే పతకం సాధించడం ఖాయమని అన్నారు.

# బీసీసీఐ ఆ విషయాన్ని కోహ్లీకి చెప్పలేదట!



**ఇంటర్నెట్ డెస్క్:** అందరూ అనుకున్నట్టుగానే భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్‌ను బీసీసీఐ నియమించింది. ఈ నెలాఖరులో శ్రీలంకతో జరగనున్న టీ20, వన్డే సిరీస్‌తో కోచ్‌గా గంభీర్ తన ప్రస్థానాన్ని మొదలుపెట్టనున్నాడు.అయితే, కోచ్‌గా గంభీర్‌ను నియమించే ముందు బీసీసీఐ విరాట్ కోహ్లీ తో ఒక్కసారి కూడా చర్చించలేదట. ఐపీఎల్ 2023 సీజన్‌లో లఖ్‌నవూ, బెంగళూరు మ్యాచ్ సందర్భంగా కోహ్లీ, గంభీర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అప్పట్లో ఇది సంచలనంగా మారింది. 2024 ఐపీఎల్‌లో వీరిద్దరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఇద్దరి మధ్య విభేదాలకు తెరపడినట్లు భావిస్తున్నారు. కానీ, ఇప్పుడు కోచ్, ఆటగాడి పాత్రల్లో ఏ మేరకు సమన్వయం చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్సీ రేసులో ముందున్న హార్దిక్ పాండ్యకు గంభీర్ నియామకానికి సంబంధించిన సమాచారాన్ని బీసీసీఐ ముందుగానే ఇచ్చినట్లు తెలుస్తోంది. "వీరు కుర్చోని మాట్లాడుకోవడానికి, జట్టు గురించి చర్చించుకోవడానికి చాలా సమయం ఉంది. సమీప భవిష్యత్తులో యువ ఆటగాళ్లదే కీలకపాత్ర కాబోతోంది. దీంతో బీసీసీఐ ఆ దిశగా నిర్ణయాలు తీసుకుంటోంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.2027 వరల్డ్ కప్ వరకు కోచ్‌గా కొనసాగే అవకాశమున్న గంభీర్ ముందు కొన్ని సవాళ్లున్నాయి. గౌతీ కోచ్‌గా భారత్.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టెస్టు ఛాంపియన్ షిప్ 2023-25, టీ20 ప్రపంచ కప్ 2026, 2027 వరల్డ్ టోర్నీలు ఆడనుంది. ఈ మెగా టోర్నీల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడానికి గంభీర్ ఎలాంటి వ్యూహాలు రచిస్తాడో చూడాలి. సీనియర్లను కొనసాగిస్తూనే యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంలో గౌతీ ఏ విధంగా వ్యవహరిస్తాడో చూడాలి. టీ20 ప్రపంచ కప్‌తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అయితే, రోహిత్, కోహ్లీ వన్డేలు, టెస్టుల్లో టీమ్‌ఇండియాకు చాలా కీలకం. సుదీర్ఘ ఫార్మాట్‌లో జడేజా కూడా ప్రభావం చూపే ఆటగాడే. వీరితో గంభీర్ ఏ విధంగా సమన్వయం చేసుకుంటాడనే ఆసక్తికరంగా మారింది.

# వింబుల్డన్ ఫైనల్లో జాస్మినె.. అమెరికా 'నల్లకలువ' రికార్డు సమం



ఇటలీ యువకెరటం జాస్మినె పవోలిని మరోసారి చరిత్ర సృష్టించింది. ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్‌గా జేజేలు అందుకన్న జాస్మినె వింబుల్డన్ ఫైనల్లో అడుగుపెట్టిది.తద్వారా మహిళల సింగిల్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి ఇటలీ అమ్మాయిగా రికార్డు నెలకొల్పింది.గురువారం సెంటర్ కోర్టులో ఆద్యంతం ఉత్కంఠ రేపిన పోరులో డొన్నా వెకిక్‌పై జాస్మినె విజయ ఢంకా మోగించింది. దాంతో, ఒకే ఏడాది ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ ఫైనల్లో కాలు మోపిన రెండో ప్లేయర్‌గా నిలిచింది. ఆమె కంటే ముందు 'అమెరికా నల్ల కలువ' సెరెనా విలియమ్స్ ఈ ఫీట్ సొంతం చేసుకుంది. టైటిల్ కోసం రెండో సెమీఫైనల్ విజేతను జాస్మినె ఢీ కొట్టనుంది.

# 'గంభీర్‌కు పెద్ద అభిమానిని'.. 'కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది'

**ఇంటర్నెట్ డెస్క్:** టీమ్‌ఇండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ను నియమించడం పట్ల దక్షిణాఫ్రికా మాజీ పేసర్ డేల్ స్టెయిన్ హర్షం వ్యక్తం చేశాడు.గంభీర్‌కు తాను వీరాభిమానిని అని స్టెయిన్ పేర్కొన్నాడు. వీరిద్దరూ అంతర్జాతీయ క్రికెట్‌తోపాటు ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌ల్లో కలిసి ఆడారు."నేను గౌతమ్ గంభీర్‌కు పెద్ద అభిమానిని. దూకుడుగా ఉండే అతడి మనస్తత్వం నాకెంతో ఇష్టం. నాతో ఆడిన టీమ్‌ఇండియా ఆటగాళ్లలో అతికొద్దిమంది తిరిగి భారత జట్టుకు సేవలందించారు. ఆ జాబితాలో గంభీర్ చేరుతుండటంతో సంతోషంగా ఉంది. కేవలం భారత్‌కే కాదు ప్రపంచ క్రికెట్‌కు కొంచెం దూకుడుగా ఉండి కొంచెం కష్టపడి ఆట ఆడే కుర్రాళ్లు కావాలి.మేమందరం లీగ్‌లలో వేర్వేరు జట్ల తరఫున ఆడినా చాలా స్నేహపూర్వకంగా ఉంటాం. మైదానంలో గంభీర్ దూకుడుగా ఉన్నప్పటికీ మైదానం వెలుపల జెంటిల్‌మెన్‌గా ఉండే విధానం నాకు ఇష్టం. అతడు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలొగ్గడు. గంభీర్ చాలా తెలివైన క్రికెటర్. భారత కోచ్‌గా అద్భుతంగా రాణిస్తాడు" డేల్ స్టెయిన్ పేర్కొన్నాడు.

## కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది: కలిస్

దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ కూడా గంభీర్‌పై ప్రశంసలు కురిపించాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున గంభీర్ సారథ్యంలో కలిస్ ఆడిన విషయం తెలిసిందే. "గౌతీ (గంభీర్) కోచింగ్ వైపు రావడం చాలా బాగుంది. అతనికి నిజంగా మంచి క్రికెట్ బ్రెయిన్ ఉంది. దూకుడుగా ఆడటానికి ఇష్టపడతాడు. యువ ఆటగాళ్లు అతని నుంచి చాలా నేర్చుకుంటారు. భారత జట్టుకు గంభీర్ ఎంతో విలువను జోడిస్తాడు" అని కలిస్ వివరించాడు.



# ద్రవిడ్ కంటే ముందుగానే.. రూ.5 కోట్లు వదులుకునేందుకు సిద్ధపడిన రోహిత్ శర్మ!

**ఇంటర్నెట్ డెస్క్:** టీ20 ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ రూ.125 కోట్ల బహుమతిని ప్రకటించింది. ఇందులో ఆటగాళ్లతో పాటు కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు రూ.5 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు.బోనస్‌పై ద్రవిడ్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తనకు అందించే బోనస్‌ను సగానికి తగ్గించాలని బీసీసీఐని కోరారు. మిగతా కోచ్‌లకు ఇచ్చిన విధంగానే రూ.2.5 కోట్లు ఇవ్వాలని ద్రవిడ్ విజ్ఞప్తి చేశాడు. తాజాగా టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తన బోనస్ మొత్తాన్ని వదులుకునేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ద్రవిడ్ కంటే ముందుగానే రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడని సమాచారం. కానీ, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సహాయక సిబ్బందిలో తక్కువ మొత్తం అందుకున్న వారి కోసం ఆటగాడికి తన వంతుగా వచ్చే ప్రైజ్ మనీ మొత్తాన్ని (రూ.5 కోట్లు) రోహిత్ శర్మ వదులుకునేందుకు సిద్ధపడినట్లు జాతీయ మీడియాలో వార్తలొస్తున్నాయి. జట్టు గెలుపు కోసం శ్రమించిన సహాయక సిబ్బందిలో అందరికీ సమానంగా డబ్బు అందాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బార్బడోస్ నుంచి భారత్ వచ్చే క్రమంలో ఓ రిపోర్టర్ ప్రశ్నించగా.. రోహిత్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. "జట్టు గెలుపు కోసం త్రోడౌన్ స్పెషలిస్ట్‌లు, మసాజర్స్, ఫిజియోలు ఇలా ఎంతోమంది శ్రమించారు. తక్కువ వేతనం వచ్చిన సహాయ సిబ్బందిలో అందరికీ సమానంగా నా ప్రైజ్ మనీ చెందాలనిఆశిస్తున్నా" అని రోహిత్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇది వైరల్‌గా మారింది.

## గురువును మించిన శిష్యుడిగా..



ఈ నిర్ణయంతో గురువును మించిన శిష్యుడిగా రోహిత్ ప్రశంసలు అందుకుంటున్నాడు. కాగా.. స్క్వాడ్‌లోని 15 మంది ప్లేయర్లకు రూ.5 కోట్లు చొప్పున అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రిజర్వ్ ఆటగాళ్లకు రూ.కోటి చొప్పున బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే ఒక్కొక్కరికి రూ.2.5 కోట్లు, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో సహా సెలక్షన్ కమిటీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.కోటి ప్రకటించారు. సహాయక సిబ్బందిలో ముగ్గురు ఫిజియోథెరపిస్ట్‌లు, ముగ్గురు త్రోడౌన్ స్పెషలిస్టులు, ఇద్దరు మసాజర్‌లు, స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్‌లకు ఒక్కొక్కరికి రూ.2 కోట్లు అందించాలని బీసీసీఐ నిర్ణయించింది.

# సాధారణ సభ్యుడిగా కొనసాగుతా..

శ్రీలంక జట్టు కెప్టెన్ వనిందు హసరంగ తన కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఇకపై జట్టులో సాధారణ సభ్యుడిగా కొనసాగుతానని హసరంగ స్పష్టం చేశాడు. హసరంగ రాజీనామాను శ్రీలంక క్రికెట్ బోర్డు ధృవీకరించింది.త్వరలో శ్రీలంక టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌ని ప్రకటించనున్నారు.ఇక హసరంగ గతేడాదే శ్రీలంక టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. అతను లంక జట్టు సారథిగా కేవలం పది మ్యాచ్ ల్లో మాత్రమే వ్యవహరించాడు. టీ20 వరల్డ్‌కప్ 2024లో హసరంగ సారథ్యంలో శ్రీలంక నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో విజయం సాధించింది.





## పాలరతి శిల్పంలా మెరిసిన రుక్సార్ ధిల్లన్.. ఫిదా అవ్వాల్సిందే

రుక్సార్ ధిల్లన్.. ఈ అమ్మడు ఆకతాయి అనే తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన కృష్ణార్జున యుద్ధం లో హీరోయిన్ గా చేసింది.ఈ లో తన నటనతో పాటు తన అందంతోనూ ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఆతర్వాత అల్లు శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ అనేలో చేసింది. ఈ కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది ఈ మూవీ.అలాగే హిందీలోనూ లు చేసింది. ఆతర్వాత విశ్వక్ సేన్ హీరోగా నటించిన అశోకవనంలో అర్జున కల్యాణం తో హిట్ అందుకుంది. ఈ లో కూడా రుక్సార్ ధిల్లన్ సెకండ్ హీరోయిన్ గా చేసింది.స్పార్క్ ఎల్.ఐ.ఎఫ్.ఈ, నా సామిరంగా ల్లో నటించింది రుక్సార్ ధిల్లన్. ఇక ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో అవకాశాలు అందుకోలేకపోతుంది. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది.తన అందాలతో దర్శక నిర్మాతలకు గాలాలు వేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




## 'ఉత్తరకాండ'లో మాలికగా శివన్న

కోలీవుడ్ నటి ఐశ్వర్య రాజేష్ కన్నడ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తుంది. ఇటీవలే ఈ బ్యూటీ కన్నడలో తన కొత్త సినిమా 'ఉత్తరకాండ' ను ప్రకటించింది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్న కన్నడ స్టార్ నటుడు శివ రాజ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నటుడి ఫస్ట్ లుక్ ని విడుదల చేసారు.ఈ సినిమాలో నటుడు మాలిక అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ధనంజయ, చైత్ర జె ఆచార్, విజయ్ బాబు, దిగంత్, యోగరాజ్ భట్, రంగాయణ రఘు, గోపాలకృష్ణ దేశ్‌పాండే, ఉమాశ్రీ మరియు ఇతర నటీనటులు కీలక పత్రాలు పోషిస్తున్నారు. KRG స్టూడియోస్ నిర్మించిన ఈ చిత్రానికి రోహిత్ పడకి దర్శకత్వం వహిస్తున్నారు. అమిత్ త్రివేది ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.


# అరుదైన రికార్డును అందుకున్న 'కల్కి 2898 ఏడీ'

ఇంటర్నెట్‌డెస్క్: ప్రభాస్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తూ కాసుల వర్షాన్ని కురిపిస్తోంది. గురువారం ఈ చిత్రం మరో రికార్డును సొంతం చేసుకుంది.ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లు (గ్రాస్) వసూలు చేసిన భారతీయ చిత్రంగా రికార్డు సృష్టించింది. 'కల్కి'కన్నా ఈ రికార్డును సాధించిన భారతీయ చిత్రాలు ఆరు ఉండగా, 'కల్కి'నెంబర్ 7. ఇక నార్త్ అమెరికాలోనూ అరుదైన ఫీట్‌ను కల్కి సొంతం చేసుకుంది. 16.2 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. నాన్‌బాహుబలి రికార్డులను బద్దలు కొట్టింది. బుక్ మై షోలో కోటికి పైగా టికెట్ల విక్రయమైన చిత్రంగా రికార్డు సృష్టించింది.ఫుల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన చిత్రాలివే! దంగల్ (2016) రూ.2024 కోట్లు, బాహుబలి2 (2017) రూ.1810 కోట్లు, ఆర్ఆర్ఆర్ (2022) 1387 కోట్లు, కేజీయఫ్2 (2022) రూ.1250 కోట్లు, జవాన్ (2023) రూ.1148 కోట్లు, పఠాన్ (2023) రూ.1050 కోట్లు




## తొలగిన అడ్డంకులు భారతీయుడు-2

# సినిమాకు కోర్ట్ గ్రీన్‌సిగ్నల్..




భారతీయుడు వస్తూనే ఉంటాడు.. అవినీతిని అంతం చేసేదాకా! యస్. భారతీయుడు-2 మూవీలో అసలు ట్విస్ట్ ఏంటో మరి కొద్ది గంటల్లో తెరపై కనిపించనుంది. ఇప్పుడు దేశంలో ఏం నడుస్తోంది అంటే భారతీయుడు టాపిక్ ఒక్కటే నడుస్తోంది.దేశమంతా భారతీయుడు -2 హవా కనిపిస్తోంది. భారతీయుడు మూవీ వచ్చిన దాదాపు 28 ఏళ్ళ తర్వాత ఇప్పుడు సీక్వెల్ రావడం, ఆసక్తిని రేపుతోంది. అయితే అది 3గంటల పైగా నిడివి ఉన్న కావడంతో ఇప్పటి జనరేషన్‌ని ఆకట్టుకోగలుగుతుందా అనే చర్చ కూడా సాగుతోంది. ఈమధ్య కాలంలో దిగ్గజ దర్శకుడు శంకర్ అంత ఫామ్‌లో లేడు. అయితే లోక నాయకుడు కమల్ హాసన్ మాత్రం, విక్రమ్ సూపర్ హిట్ తర్వాత మాంచి జోరు మీదున్నారు. కమల్, శంకర్ కాంబినేషన్‌లో రేపు విడుదల అవుతున్న భారతీయుడు-2 మూవీ మీద అంచనాలు భారీ గానే ఉన్నాయి.ఈ రోజుల్లో క్లైమాక్స్ లేని లైనా వస్తున్నాయేమో కానీ.. సీక్వెల్ లేని భారీ లు మాత్రం రావట్లేదు. ప్రతి కు క్లైమాక్స్‌లో పార్ట్ 2 అని వేస్తున్నారు. అది తీస్తారో తీయరో తర్వాతి విషయం. ముందైతే ఓ ప్రకటనే కదా అని చేస్తున్నారు. మరి ఇండియన్-2లోనూ అదే చేయబోతున్నారా..? క్లైమాక్స్‌లో పార్ట్ 3కి సంబంధించిన అప్‌డేట్ ఎలా ఉండబోతుంది..?ఆరేళ్ళ కింద మొదలైంది.. ఐదేళ్లుగా సెట్స్‌పైనే ఉంది.. రెండేళ్లు ఆగిపోయింది.. ఏడాదిన్నర కింద హడావిడిగా తిరిగి మొదలైంది.. మొత్తానికి అన్ని అడ్డంకులు దాటుకుని ఇప్పుడు థియేటర్స్‌లోకి వచ్చేస్తోంది ఇండియన్ 2. శంకర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై అంచనాలు బాగానే ఉన్నాయి. తెలుగులోనూ భారీగానే వస్తున్నాడు భారతీయుడు - 2. ఇండియన్ 2 మాత్రమే కాదు.. దీనికి పార్ట్ 3 కూడా ఉందని ఇప్పటికే కన్ఫర్మ్ చేశారు దర్శక నిర్మాతలు. కమల్ హాసన్ అయితే ఓ అడుగు ముందుకేసి భారతీయుడు 3 కోసమే తాను 2 చేశానంటూ, పై హైప్‌ని మరింత పెంచేశారు. అంతగా ఆ లో ఏముంటుందబ్బా అంటూ ఆడియన్స్ కూడా బాగానే ఊహల్లోకి వెళ్లిపోతున్నారు. ఈ ఎగ్జైట్‌మెంట్ మరింత పెంచే ప్రయత్నాలు చేస్తున్నారు శంకర్.ఇదిలా ఉంటే భారతీయుడు-2 కు మదురై కోర్ట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విడుదలపై స్టే ఇవ్వలేమని తేల్చి చెప్పింది మదురై కోర్టు. అయితే ఈ లోని మర్మకళ సన్నివేశాలపై రాజేంద్రన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన పుస్తకం ఆధారంగా సన్నివేశాలు తీశారని రాజేంద్రన్ ఆరోపించారు. అయితే భారతీయుడు పార్ట్-1లోని సన్నివేశాలు కొనసాగించమని నిర్మాతలు కోర్టుకు తెలిపారు. దాంతో రాజేంద్రన్ పిటిషన్‌ను తోసిపుచ్చింది కోర్టు.

## మ్యూజిక్ పార్టనర్‌ని లాక్ చేసిన 'క'

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం తన తదుపరి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రాన్నికి మూవీ మేకర్స్ 'క' అనే టైటిల్ ని లాక్ చేసారు.ఈ చిత్రానికి సుజిత్ మరియు సందీప్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క మ్యూజిక్ రైట్స్ ని సరిగమ సౌత్ సొంతం చేసుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసారు. వర లక్ష్మి సమర్పణలో మరియు శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ హై-బడ్జెట్ పీరియడ్ విలేజ్ యాక్షన్ డ్రామాకి సామ్ సిఎస్ మ్యూజిక్ అందిస్తున్నారు.




## నాని సినిమాలో ఛాన్స్ కొట్టేసిన కెజిఫ్ బ్యూటీ



హీరోయిన్ శ్రీనిధి శెట్టి ఇమే గురించి పెద్దగా పరిచయం అవసరం లేదు. మోడల్ గా కెరీర్ ప్రారంభించి సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది ఈ అమ్మడు.మొదటి సినిమా కన్నడ హీరో యష్ సరసన హీరోయిన్ గ K.G.F సినిమాలో నటించింది. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గ నిలిచింది .దాని తరువాత అదే మూవీ సీక్వెల్ గ వచ్చిన "కేజీఫ్ 2" కన్నడ ఇండస్ట్రీ హిట్ గ నిలవడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 1200 కోట్లు కలెక్షన్స్ సాధించింది. దీనితో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న శ్రీనిధి శెట్టి ఆ సినిమా తర్వాత చియాన్ విక్రం తో కోబ్రా సినిమాలో నటించింది. ఐతే ఆ సినిమా రిజల్ట్ తేడా కొట్టడంతో ఆ తరువాత అమ్మడికి పెద్దగా ఆఫర్లు ఏమి రాలేదు.అప్పట్లో K.G.F తర్వాత తెలుగు నుంచి వరుసగా ఆఫర్లు వచ్చినా అప్పుడు చేయనని చెప్పిన శ్రీనిధి ప్రస్తుతం తెలుగులో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా వస్తున్న "తెలుసు కదా" సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. ఐతే ఈ సినిమాలో శ్రీనిధితో పాటు రాశి ఖన్నా కూడా నటిస్తుంది. ఇక లేటెస్ట్ గా అమ్మడు న్యాచురల్ స్టార్ నాని చేస్తున్న హిట్ 3 లో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ ఫస్ట్ కేస్, హిట్ సెకండ్ కేస్ సినిమాలు విశ్వక్ సేన్, అడవి శేష్ లు చేశారు. ఇప్పుడు హిట్ 3 ని నాని చేస్తున్నాడు. ఈ సినిమాలకు నాని నిర్మాత అని తెలిసిందే. హిట్ 3 లో శ్రీనిధి హీరోయిన్ గా లక్కీ ఛాన్స్ అందుకుందని టాక్. ఇది కనుక నిజం అయితే అమ్మడుకి తెలుగులో రాను రాను ఆఫర్లు వచ్చే అవకాశం ఎక్కువ కనిపిస్తుంది.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811
9703024024


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written